# FORMATIVE ASSESSMENT - I (T.S) 9 A

## CCE MODEL

**సిలబస్**
1. ధర్మదీక్ష
2. వీరతెలంగాణ
3. మాతృభావన
(ఉపవాచకం) కుంరం భీం

**తెలుగు** **తరగతి - 9**

సమయం : 45 నిమిషాలు | మార్కులు : 20

| | పుస్తక సమీక్ష | ప్రాజెక్టు పని | నోటు పుస్తకం నిర్వహణా విధానం | ప్రాతపరీక్ష | మొత్తం |
|---|---|---|---|---|---|
| కేటాయించిన మార్కులు | 10 | 10 | 10 | 20 | 50 |
| వచ్చిన మార్కులు | | | | | |

**I. అవగాహన - ప్రతిస్పందన :**

అ) క్రింది గద్యభాగాన్ని చదవండి. తప్పొప్పులను గుర్తించండి. **4 X1 = 4 మా**

> నిజాం సర్కారుకు, తెల్లదొరలకు వ్యతిరేకంగా పోరుచేస్తున్న వాళ్ళతో విటోబాకు సన్నిహిత సంబంధాలున్నాయి. విటోబా రహస్యంగా పత్రిక నడిపేవాడు. రహస్యపార్టీ, రహస్య పత్రికల గురించి తెలుసుకున్న భీం, విటోబాపై మంచి అభిప్రాయం ఏర్పరచుకున్నాడు. కొండల్‌కు మాత్రం ఇదంతా రుచించలేదు. అతను తిరిగి ఇంటికి పోయాడు. విటోబా దగ్గర సంవత్సరం ఉన్నాడు భీం. అక్కడే తెలుగు, హిందీ, ఇంగ్లీషు చదవడం, రాయడం నేర్చుకున్నాడు. భీంకు రాజకీయాల్ని, సమాజ పరిణామాల్ని, విటోబా అర్థం చేయించాడు. మార్పు రావాలంటే త్యాగం చేయాలని తెలిపాడు. ఒక రోజు రాత్రి పోలీసులు వచ్చి విటోబాను అరెస్టుచేసి పట్టుకుపోయారు. కుంరం భీంను కొట్టి వదిలేశారు. అట్లా భీం తిరిగి ఒంటరివాడయాడు.

**ఒప్పును ( ✓ ) చేత, తప్పును ( × ) చేత ఎదురుగా ఇచ్చిన కుండలీకరణాలలో గుర్తించండి.**

1. విటోబాకు తెల్లదొరలతో సన్నిహిత సంబంధాలున్నాయి. ( )
2. భీం రాజకీయాలను, సమాజ పరిణామాలను విటోబా వద్ద అర్థం చేసుకున్నాడు. ( )
3. కొండల్ తెలుగు, హిందీ, ఇంగ్లీషు రాయడం, చదవడం నేర్చుకున్నాడు. ( )
4. భీంను కొడుతున్న పోలీసులకు అడ్డుపడిన విటోబాను అరెస్ట్ చేశారు. ( )

ఆ) క్రింది పద్యానికి ప్రతిపదార్థం రాయండి. **1 X 4 = 4 మా.**

5. ఉ॥ ఆ వరమేలు 'మేలు బళి!', యంచుఁ బ్రజల్ జయవెట్టుచుండ నా
జ్ఞా పరిపాలన వ్రతుఁడు, శాంతి దయాభరణుండు; సత్య భా
షా పరతత్త్వకోవిదుఁడు, సాధు జనాదరణుండు, దాన వి
ద్యా పరతంత్ర మానసుఁడు ధర్మతనూజుఁ డుదగ్రతేజుఁడై.



SRPUBLICATIONS